క్లుప్తంగా

పోగొట్టుకున్న ట్యాబ్ అప్పగింత



ట్యాబ్ అందిస్తున్న మేనేజర్ సాయన్న

నిర్మల్‌టౌన్: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న రూ.15వేల విలువైన ట్యాబ్‌ను డిపో మేనేజర్ సాయన్న బాధితుడికి అప్పగించారు. పట్టణంలోని విశ్వనాథ్‌పేట్‌కు చెందిన పి.అఖిలేశ్ గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి నిర్మల్‌కు బస్సులో వచ్చాడు. బస్సులో అతడు మర్చిపోయిన ట్యాబ్‌ను సెక్యూరిటీ సిబ్బంది ఎస్.విఘ్నేశ్వర్‌రెడ్డి గమనించి డిపో మేనేజర్‌కు అందించాడు. డిపో మేనేజర్ వివరాలు తెలుసుకొని బాధితుడిని బస్టాండ్‌కు రప్పించి ట్యాబ్‌ను అందజేశారు. దీంతో విఘ్నేశ్వర్‌రెడ్డిని పలువురు అభినందించారు.

బహుజన ముక్తి పార్టీ జిల్లా కార్యదర్శిగా సమీ



ఖానాపూర్: బహుజన ముక్తి పార్టీ జిల్లా కార్యదర్శిగా ఖానాపూర్‌కు చెందిన షేక్ సమీ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో గురువారం పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో సమీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి పదవి కట్టబెట్టిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

పశువైద్య శిబిరం

లక్ష్మణచాంద: సోన్ మండలం కూచన్‌పెల్లి గ్రామంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పశు వైద్యాధికారి మహేశ్ 25 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 52 పశువులకు నట్టల నివారణ మందులు, 15 పశువులకు, 300 గొర్రెలు, మేకలకు సాధారణ చికిత్స చేశారు. అనంతరం యజమానులకు పలు సూచనలు చేశారు. సర్పంచ్ రాజు, ఎంపీటీసీ రాజేశ్వర్, ఉపసర్పంచ్ సాయినాథ్, వైద్య సిబ్బంది విజయలక్ష్మి, నవీన్, గోపాలమిత్రలు సురేందర్, భోజన్న తదితరులు ఉన్నారు.

భూమిపూజ



పనులు ప్రారంభిస్తున్న నాయకులు

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లి పంచాయతీ పరిధిలోని పొట్టపల్లి గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, సర్పంచ్ రాజేందర్, ప్రతాప్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

కడెం:శ్రీరామనవమిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని సీతారాముల ఆలయానికి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు బాదవత్ పూర్ణచందర్ రూ.పదివేల విరాళం అందించారు. కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

మసీద్ కమిటీ కార్యవర్గం

కడెం: మండల కేంద్రంలోని జామమసీద్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ముబారక్ బిన్ మహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ.హకీమ్, ఉపాధ్యక్షుడిగా సైఫోద్దిన్, అంజత్‌ఖాన్, కోశాధికారిగా రహమాన్, మగ్బుల్‌ను ఎన్నుకున్నారు.

మున్నూరుకాపు సంఘం కార్యవర్గం

లోకేశ్వరం: మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడిగా గోపు భోజన్న, ఉపాధ్యక్షుడిగా లోలం మల్లేశ్, కోశాధికారిగా అశోక్, సభ్యులుగా ముత్యం, మధు, తూము గంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న శ్యాంసుందర్

లోకేశ్వరం: మండలంలోని గడ్‌చాంద గ్రామంలో సీడీపీ నిధులు రూ.2.50లక్షలతో సీసీ రోడ్డు, జెడ్పీ నిధులు రూ.2.50లక్షలతో మట్టి రోడ్డు పనులను గురువారం జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ కన్వీనర్ శ్యాంసుందర్, లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ జీవన్, గంగన్న, సాయన్న ఉన్నారు.

రాములోరి కల్యాణం

శ్రీరామనవమిని పురస్కరించుకొని గురువారం జిల్లావ్యాప్తంగా రామాలయాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి. అంతకుముందు ఉత్సవమూర్తుల శోభాయాత్ర చేపట్టగా గ్రామస్తులు తలంబ్రాలు, వస్త్రాలతో వేడుకలో పాల్గొన్నారు. కల్యాణతంతు తిలకించేందుకు వచ్చిన వారికి ఇబ్బందులు రాకుండా ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి. ఖానాపూర్‌లో ఎమ్మెల్యే రేఖానాయక్, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ పూజలు చేశారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, హనుమాన్ దీక్షాపరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖానాపూర్‌లో కల్యాణం తిలకిస్తున్న భక్తులు



బైంసారూరల్ : దేగాంలో పూజలు చేస్తున్న భక్తులు



కడెంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకులు



లక్ష్మణచాంద: వడ్యాల్‌లో కల్యాణ మహోత్సవం



కుంటాలలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు, హనుమాన్ దీక్షాపరులు



కుభీర్ శివసాయి ఆలయంలో..



సారంగాపూర్: జామ్‌లో స్వామివారి ప్రతిమలు



సర్పాపూర్(జ)లో కల్యాణం..



తానూరు శోభాయాత్రలో నృత్యం చేస్తున్న భక్తులు



లోకేశ్వరం: గడ్‌చాందలో దీక్షాపరుల శోభాయాత్ర



ముధోల్‌లో..



నిర్మల్‌టౌన్: రాంనగర్‌లో పల్లకి మోస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్



దస్తురాబాద్: రేవోజీపేటలో సీతారాముల కల్యాణం



బాసరలో..

మజ్జిగ పంపిణీ

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న వారి కోసం 2001–02 పదో తరగతి బాగులవాడ శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు మజ్జిగ పంపిణీ చేశారు. మినీ ట్యాంక్ బండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రెండు వేల మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ పాకెట్లు పంపిణీ చేశారు.

సోన్ సీఐగా నవీన్‌కుమార్



లక్ష్మణచాంద: సోన్ సర్కిల్ నూతన సీఐగా నవీన్‌కుమార్ నియమితులయ్యారు. ఇక్కడ సీఐగా పని చేసిన రాంనరసింహారెడ్డి బదిలీపై భూపాలపల్లికి వెళ్లారు. సిరిసిల్లలో పని చేస్తున్న నవీన్‌కుమార్ సోన్ సీఐగా బదిలీ అయ్యారు.

ప్రమాదకర కొమ్మలు తొలగింపు

కడెం: మండలంలోని నవాబ్‌పేట్ సమీపంలో ప్రధాన రహదారి పక్కన చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా మారాయి. ప్రయాణికులు ఇన్‌చార్జ్ తహసీల్దార్ చిన్నయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వీఆర్‌ఏతో వేలాడుతున్న కొమ్మలను తొలగింపజేశారు.

యువత శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి



ఆవిష్కరిస్తున్న మురళీధర్‌రెడ్డి, రాంచందర్

సారంగాపూర్: మండలంలోని ప్యారమూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, పాకాల ఫౌండేషన్ చైర్మన్ రాంచందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత శివాజీని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ నారాయణరెడ్డి, అడెల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు చందు, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ మాధవరావు, లింగారెడ్డి, సాగర్‌రెడ్డి, సాయన్న, రాజు, రవీందర్, మధుకర్ ఉన్నారు.

ముగిసిన అఖండ హరినామ సప్తాహం



ప్రవచనం చెబుతున్న యోగేశ్ మహరాజ్

తానూరు: మండలంలోని హంగిర్గా గ్రామ రామాలయం ఆవరణలో వారం రోజులుగా జరుగుతున్న అఖండ హరినామ సప్తాహం గురువారం ముగిసింది. చివరిరోజు ఉదయం నిర్వహించిన కాళ్యకీర్తనలో నాందేడ్ జిల్లాకు చెందిన యోగేశ్ మహరాజ్ పాల్గొని భక్తులకు ప్రవచనాలు చెప్పారు. ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలు వీడి భక్తి మార్గంలో పయనించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు తులసీమాలలు ధరించగా ఉట్టి కొట్టి ప్రసాదం పంపిణీ చేశారు. మహరాజ్‌లను గ్రామ కమిటీ సభ్యులు సన్మానించి.. భక్తులకు అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని దాగాం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గురువారం అఖండ హరినామ సప్తాహం ప్రారంభమైంది. ఉదయం జ్ఞానేశ్వరి పారాయణం, మధ్యాహ్నం భజన, కీర్తనలు కొనసాగుతున్నాయి. సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేలాడుతున్న విద్యుత్ ప్రమాదం

జిల్లా కేంద్రంలో మీడియం ప్లాంటేషన్‌లో భాగంగా డివైడర్ల మధ్యలో మొక్కలు నాటారు. వాటి సంరక్షణకు బోర్లు ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. చెట్ల మధ్యన సెంట్రల్ లైటింగ్‌లో విద్యుత్ తీగలు కిందకు ఏర్పాటు చేయడంతో ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. దీంతో నీడ కోసం చెట్ల వద్దకు వచ్చే పశువులకు ముప్పు పొంచి ఉంది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్



అటెన్షన్ ప్లీజ్.. రద్దీ సమస్య పరిష్కరించరూ



నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాకేంద్రంలోని ప్రియదర్శినినగర్‌కు వెళ్లే రోడ్డు మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. మార్కెట్లో సరుకులు దింపేందుకు వచ్చిన లారీలు, వివిధ పల్లెలకు వెళ్లాల్సిన ఆటోలు అక్కడే నిలుపుతుండటంతో రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రద్దీ నెలకొనకుండా చూడాలని పలువురు కోరుతున్నారు

ప్రశ్నించాల్సిన అధికారి: రావుల దేవేందర్, ట్రాఫిక్ ఎస్సై, ఫోన్: 9963707758

వెండి కిరీటం బహూకరణ

కుంటాల: శ్రీరామనవమి పురస్కరించుకొని కుంటాల శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో గురుస్వామి భుజంగం గణపతి, అర్చకుడు వినయ్‌పాండే ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. స్వామివారికి గ్రామానికే చెందిన చిప్ప గజేందర్ 25 తులాల వెండి కిరీటం, కడార్ల హరిప్రసాద్ మకర తోరణం, గుద్దేటి లక్ష్మి నర్సయ్య ఇత్తడి కిరీటం, వడ్నం రమేశ్ నాగభరణం, జుట్టు వెంకటరమణ రాగి గోమండలం బహూకరించారు. గజేందర్, నవీన్, లక్ష్మినారాయణ, సురేశ్, ఎస్.ముత్యం, వేణు, గంగయ్య, శ్రీనివాస్, భీమన్న, భూమన్న పాల్గొన్నారు.

భిక్ష ఏర్పాటు

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లెలో ఉపసర్పంచ్ కృష్ణవేణి ధర్మరాజు దంపతులు గురువారం హనుమాన్ దీక్షాపరులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఆలయంలో భజనలు చేశారు. గురుస్వామి రాజేశ్వర్, దీక్షాపరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	15
వంకాయ	50
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	70
క్యారెట్	100
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	120
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : దసరా
నారాయణ: బలగం

నేడు వారసంత వేలం

తానూరు: మండల కేంద్రంలో ప్రతీ మంగళవారం నిర్వహించే వారసంత ఏడాది పాటు నిర్వహణకు వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి జాలంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31న గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలంపాట ఉంటుందన్నారు. ఆసక్తి కల్గినవారు వేలంలో పాల్గొనాలని సూచించారు.

రేపు వారసంత వేలం

కుంటాల: మండల కేంద్రంలో ప్రతి ఆదివారం జరిగే వారసంతకు ఏప్రిల్ 1న శనివారం పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాజబాపు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు రూ.మూడు వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. నిబంధనల ప్రకారం వేలం నిర్వహిస్తామని సహకరించాలని వారు కోరారు.

రేపు చాలీసా పారాయణం

ఖానాపూర్: పట్టణంలోని శ్రీవీరాంజనేయ శివసాయి సమాజ్ జంగల్ హనుమాన్ మందిరంలో శనివారం అఖండ హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. గురుస్వామి హనుమాన్ ఉపాసకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గీతాలాపన, భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు, హనుమాన్ దీక్షాపరులు హాజరై పారాయణ మహోత్సవం విజయవంతం చేయాలని కోరారు.

కౌన్సిలర్ల ఇళ్లకు బడ్జెట్ ప్రతులు

ఖానాపూర్: పట్టణంలో మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశానికి హాజరుకావాలని కోరుతూ మున్సిపల్ సిబ్బంది పలువురు కౌన్సిలర్ల ఇళ్లకు బడ్జెట్ సమావేశాల ప్రతులను అతికించారు. ఇప్పటికే మూడుసార్లు వాయిదాపడ్డ సమావేశానికి హాజరయ్యేందుకు ప్రతులను తీసుకునేందుకు నిరాకరించారు. దీంతో నాలుగోసారి కౌన్సిలర్ల ఇళ్ల గోడలకు ప్రతులను అంటించారు. శుక్రవారం జరిగే బడ్జెట్ సమావేశానికి కౌన్సిలర్లు హాజరుకావాలని అధికారులు ఈ ప్రతుల్లో పేర్కొన్నారు.

విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

లోకేశ్వరం: నిర్మల్‌లో వచ్చే నెల 2న మొల్లమాంబ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని కుమ్మర సంఘం జిల్లా కోశాధికారి తొడిశెట్టి శంకర్ అన్నారు. గురువారం మండలంలోని గడ్‌చాందలో మొల్లమాంబ విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ తిరిగి అందజేశారు. ఆయన మాట్లాడుతూ కుమ్మర సంఘం సభ్యులు సకాలంలో రావాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం నాయకులు తొడిశెట్టి రవికాంత్, కొత్తపల్లి విఠల్, పొతుగంటి సాయన్న, రామకృష్ణ ఉన్నారు.